Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | మంగళవారం 11.06.2024

# DYNAMIC

## బాబాయ్ ప్రమాణ స్వీకారానికి రామ్ చరణ్

తెలంగాణవీణ,ఏపీ బ్యూరో



చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీతో సహా దేశ వ్యాప్తంగా పలువురు రాజకీయ ప్రముఖులు రానున్నారు. అలాగే పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్నారు. ఇటీవల జరిగిన ఏపీ ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టనున్నారు. గన్నవరం వద్ద కేసరపల్లి వేదికగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జూన్ 12న ఉదయం 11.27 గంటలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు.చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీతో సహా దేశ వ్యాప్తంగా పలువురు రాజకీయ ప్రముఖులు రానున్నారు. అలాగే పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్నారు. దీంట్లో భాగంగా రామ్ చరణ్ చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి వెళ్లనున్నారు. అదే రోజు పలువురు నేతలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా ఉన్నారు. పవన్ కూడా డిప్యూటీ సీఎంగా అదే రోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారని సమాచారం.

## సచివాలయానికి ఎందుకు దూరంగా ఉంటున్నా సీఎం



తెలంగాణవీణ,హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి కోద్ది రోజులగా చాల ఇంట్రేస్టింగ్ విషయాలు కనిపిస్తున్నాయి. గత కోద్ది రోజులుగా సీఎం రేవంత్ సచివాలయానికి దూరంగా ఉండటం ఇప్పుడు హాట్ టాఫిక్ గా మారుతుంది. సచివాలయం నుండి కాకుండా ముఖ్యమైన రీవ్యూలు పోలిస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి చేయడం ఇప్పుడు రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది. దీనికి ప్రధాన కారణం సచివాలయంలో వాస్తు మార్పులేనా..? అందుకే సీఎం. తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి కోద్ది రోజులగా చాల ఇంట్రేస్టింగ్ విషయాలు కనిపిస్తున్నాయి. గత కోద్ది రోజులుగా సీఎం రేవంత్ సచివాలయానికి దూరంగా ఉండటం ఇప్పుడు హాట్ టాఫిక్ గా మారుతుంది. సచివాలయం నుండి కాకుండా ముఖ్యమైన రీవ్యూలు పోలిస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి చేయడం ఇప్పుడు రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది. దీనికి ప్రధాన కారణం సచివాలయంలో వాస్తు మార్పులేనా..? అందుకే సీఎం మరో అల్టార్నేటివ్ ను ఆలోచించారా..? అవునా అంటే తాజ ఉదహరణలు అవుననే అనిపిస్తున్నాయి.. అసలు తెలంగాణ సచివాలయంలో ఏం జరుగుతుంది.

## జనసేన శాసనసభాపక్ష గా పవన్ కళ్యాణ్




తెలంగాణవీణ,ఏపీ బ్యూరో


* ప్రతిపాదించిన తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్
* ఏకగ్రీవంగా ఆమోదించిన ఎమ్మెల్యేలు
* మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనసేన శాసనసభాపక్ష సమావేశం

జనసేన శాసనసభాపక్ష నేతగా ఆ పార్టీ అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జనసేన మంగళవారం 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో తమ పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరిగినట్లు తెలిపింది. ఈ భేటీకి పార్టీ ఎమ్మెల్యేలంతా హాజరయ్యారు.ఈ భేటీలో పార్టీ శాసనసభాపక్ష నేతగా పవన్ కళ్యాణ్ పేరును తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.మరోవైపు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా సమావేశం అయ్యారు. పార్టీ శాసనసభాపక్ష నేత ఎంపికపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి వారితో చర్చించారు. అధిష్ఠానం ప్రకటనకు ఎమ్మెల్యేలంతా కట్టుబడి ఉండాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రజలంతా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిపై విశ్వాసంతో మంచి విజయం అందించారని పురందేశ్వరి అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర బీజేపీ తరఫున ఈ కార్యక్రమంలో పాల్గొంటామని పేర్కొన్నారు.

తెలంగాణవీణ,ఏపీ బ్యూరో

## క్యాబినెట్ కూర్పుపై చంద్రబాబు కసరత్తు

కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరే తంతు పూర్తయింది. వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైంది. దేశ ప్రధానిగా నరేంద్రమోదీ సహా 72 మంది ఎంపీలు కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వంతు. ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరే సమయం ఆసన్నమైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.



## ఇంత ఘనవిజయం సాధిస్తామని అనుకోలేదు



తెలంగాణవీణ,ఏపీ బ్యూరో

* ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు నిజమైన సంక్షేమానికి దూరమయ్యారని వ్యాఖ్య
* గత ఐదేళ్లలో కక్షపూరిత పాలనను ఎదర్కొన్నామని వెల్లడి
* కూటమికి అనూహ్య విజయం కట్టబెట్టారన్న బీజేపీ రాష్ట్ర చీఫ్

## అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలి అన్న కళ్యాణ్

* రాష్ట్ర ప్రజలు కూటమికి అద్భుత మెజారిటీ ఇచ్చారన్న పవన్
* 5 కోట్ల మంది ప్రజలు మన పాలనపై ఆశలు పెట్టుకున్నారని వివరణ
* కక్ష సాధింపులు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదని వ్యాఖ్య



తెలంగాణవీణ,ఏపీ బ్యూరో

రాష్ట్రంలో అభివృద్ధిని సమష్టిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 175 సీట్లకుగాను అద్భుత మెజారిటీతో 164 సీట్లలో విజయం సాధించిందని, అలాగే లోక్ సభ ఎన్నికల్లోనూ 25 సీట్లకుగాను 21 ఎంపీ స్థానాలను కూటమి గెలుచుకుందని చెప్పారు.మంగళవారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్ లో కూటమి శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీడీపీ అధినేత చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కూటమి విజయం యావత్ దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని వ్యాఖ్యానించారు. కూటమి అంటే ఎలా ఉండాలో, ఎలా పనిచేయాలో కలసికట్టుగా చూపించామని చెప్పారు. రాష్టంలోని 5 కోట్ల మంది ప్రజలు కూటమి మంచి పాలన అందిస్తుందని నమ్మకం పెట్టుకున్నారని జనసేనాని గుర్తుచేశారు. అందువల్ల కక్ష సాధింపులు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదని సూచించారు.

* నేడు మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు టీజీ ఎడ్ సెట్ ఫలితాలు విడుదల..
* నేడు ఏపీ ఈపి సెట్ ఫలితాలు విడుదల,,, సాయంత్రం నాలుగు గంటలకు విడుదల..
* రేపు సాయంత్రం 4:45 నిమిషాలకు ఒడిస్సా సీఎం ప్రమాణ స్వీకారం..

## తెలంగాణ లో 3 రోజులపాటు ఉరుములు,మెరుపులు



తెలంగాణవీణ,హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు వేగంగా విస్తరించాయి. ఈ రోజు ఉత్తర అరేబియా సముద్రం, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాలో రుతుపవనాలు విస్తరించనున్నాయి. అలాగే రాష్ట్రంలోని నాసిక్, నిజామాబాద్, సుకుమా, విజయనగరం, ఇస్లాంపూర్ వరకు విస్తరించే అవకాశం ఉంది. నైరుతి రుతుపవనాల విస్తరణ నేపథ్యంలో తెలంగాణలో రానున్న మూడు రోజులు.